---

తలకు నీళ్ళోసుకొని కురులారబోసుకొని నిలుసుంటే నువ్వు నిలుసుంటే

నా మనసు నిలవనంటది ఎంత రమ్మన్నా నిన్నొదిలి రానంటది

తలకు నీళ్ళోసుకొని తడి ఆరబెట్టుకొని నిలుసుంటే నువ్వు నిలుసుంటే

నా మనసు నిలవనంటది ఎంత రమ్మన్నా నిన్నొదిలి రానంటది

పొద్దుపోయి సూరీడు పొంచి పొంచి చూస్తుంటే ॥2॥

ముద్దుమొగం నీదనిముత్తాలు మెరుస్తుంటే సొగసులకే బానిసను పిల్లోయ్ నీ సొగసులకే బానిసను పిల్లోయ్

తడిసి తడిసి నీళ్ళల్లో నీ బిరిసెక్కిన కండరాలు ॥2॥

నీరెండ ఎలుగులో నిగా నిగామంటుంటే మగసిరికి దాసినోయ్ మావా నీ మగసిరికి దాసినోయ్ మావా

తలకు నీళ్ళోసుకొని కురులారబోసుకొని నిలుసుంటే నువ్వు నిలుసుంటే

నా మనసు నిలవనంటది ఎంత రమ్మన్నా నిన్నొదిలి రానంటది

ఆరీ ఆరని కోకా అరకొరగా సుట్టుకుంటే ॥2॥

దాగీ దాగని అందం దా దా అంటుంటే దాహమేస్తున్నాది పిల్లోయ్ సెడ్డ దాహమేస్తున్నాది పిల్లోయ్

సూస్తున్న నీ కళ్ళు సురకత్తులవుతుంటే ॥2॥

ఊపలేక నా వొళ్ళు వంకరలు పోతుంటే ఏడుపొస్తున్నాది మావా సెడ్డ ఏడుపొస్తున్నాది మావో

తలకు నీళ్ళోసుకొని తడి ఆరబెట్టుకొని నిలుసుంటే నువ్వు నిలుసుంటే

నా మనసు నిలవనంటది ఎంత రమ్మన్నా నిన్నొదిలి రానంటది

సల్లగాలి ఆపక్క సలి సలిగా సోకుతుంటే పిల్లగాలి ఈపక్క ఎచ్చ ఎచ్చగ ఏపుతుంటే

నడి మధ్య నలిగాను పిల్లోయ్

ఈపక్క ఆపక్క ఇరకాటం నీకుంటే నాకెదటేమో కుర్రతనం ఎనకేమో కన్నెతనం

ఎటుపోతే ఏమౌనో మావో హెూయ్ హెూయ్ హెూయ్

తలకు నీళ్ళోసుకొని తడి ఆరబెట్టుకొని నిలుసుంటే నువ్వు నిలుసుంటే

నా మనసు నిలవనంటది ఎంత రమ్మన్నా నిన్నొదిలి రానంటది

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy